స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 315 - :: హైదరాబాద్ సోమవారం 4 - 12 - 1961 :: - 4 పేజీలు 7 నయా పైసలు

101530

తాన్‌సేన్ జయంత్యుత్సవాలు

న్యూఢిల్లీ, డిసెం 8: గ్వాలియర్‌లో తాన్‌సేన్ సమాధివద్ద ఈనెల 9 నుండి తాన్‌సేన్ జయంత్యుత్సవాలు 3 రోజులపాటు జరుగుతాయి. వీటిని మధ్యప్రదేశ్ గవర్నర్ హెచ్. వి. పటాస్కర్ ప్రారంభిస్తారు. విద్యేశ్వరి దేవి, రసూలన్‌బాయి, మానిక్ వర్మ, మల్లికార్జున్ మన్‌సూర్, విలాయత్ హుసేన్‌ఖాన్, నిస్సార్ హుసేన్‌ఖాన్, గజానన్‌రావు జోషి, రహిముద్దీన్‌ఖాన్ డాగర్, బిస్మిల్లాఖాన్, బస్వరాజ్ రాజ్‌గురు, కృష్ణారావు పండిత్, కుమారి ఎన్.రాజమ్, షరాఫత్ హుసేన్‌ఖాన్ ఈఉత్సవాల్లో పాల్గొంటారు.

జాతీయ అంతర్ రాష్ట్రీయ బ్రిడ్జి పోటీలు

హైదరాబాద్, డిసెంబర్ 8: ఈనెల 7 నుండి 17 వరకు మూడవ జాతీయ అంతర్ రాష్ట్రీయ బ్రిడ్జి ఛాంపియన్‌షిప్ పోటీలు ఇక్కడ జరుగుతాయి. వివిధ రాష్ట్రాలనుండి పన్నెండు టీములు పాల్గొనే ఈపోటీలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం పి పాయ్ ప్రారంభోత్సవం చేస్తాడు. ఈనెల 16న అఖిల భారత బ్రిడ్జి ఫెడరేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం జరుగుతుంది. వచ్చే సంవత్సరానికి కార్యవర్గంగూడా ఎన్నుకోబడుతుంది. ఈ ఫెడరేషన్ కార్యదర్శి ఎస్. బాసు ఈనెల 5వ తేదిన ఇక్కడికి వస్తున్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌నుండి వచ్చే ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు

8 లోకసభ స్థానాలకు 60 శాసన సభ స్థానాలు, అనిర్ణీత స్థితిలో

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చే ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను సెలక్టుచేయడంలో ఇంకా 8 లోకసభ స్థానాలు, 60 శాసనసభ స్థానాలను అనిర్ణీత స్థితిలోనే ఉంచింది. ఇప్పటి వరకు సెలక్టు చేయబడిన అభ్యర్థుల పేర్లు, నియోజకవర్గాలు దిగువపొందుపరుస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్‌నుండి లోకసభ స్థానాలకై వచ్చే ఎన్నికలలో పోటి చేయుటకు కాంగ్రెసు కేంద్ర ఎన్నికల కమిటి సెలెక్టు చేసిన అభ్యర్థుల వివరాలు ఇవి:

శ్రీకాకుళం: రాజగోపాలరావు, పార్వతీపురం: బి సత్యనారాయణ, చీపురుపల్లి: రావు వెంకట గోపాలకృష్ణ రంగారావు బహద్దర్, విశాఖపట్టణం: డాక్టర్ విజయానంద, అనకాపల్లి: ఎమ్. సూర్యనారాయణమూర్తి, నర్సిపట్టణం: మచ్చరాజు మాచిరాజు, రాజమండ్రి: ఇంకా తేలలేదు. కాకినాడ: ఎం. తిరుమలరావు. అమలాపురం: బి. ఎస్. మూర్తి నరసాపూర్: దాట్ల బలరామరాజు, ఏలూరు; మోతే వేదకుమారి, గుడివాడ: తేల్చబడలేదు. విజయవాడ: తేల్చబడలేదు. మచిలీపట్టణం: ఎం. వి. కృష్ణారావు, తెనాలి: తేల్చబడలేదు. గుంటూరు: కె. రఘురామయ్య, బంగోలు: టి ఎస్. పాలన్, మార్కాపూర్: సి. హెచ్. బాలిరెడ్డి, కావలి: బి. గోపాలరెడ్డి, నెల్లూరు: బి. అంజప్ప, తిరుపతి: తేల్చబడలేదు.

చిత్తూరు: ఎమ్. అనంతశయనం అయ్యంగార్, రాజంపేట: టి. ఎస్. విశ్వనాథరెడ్డి, కడప: వి. రామిరెడ్డి, అనంతపురం: ఎవరూ సిఫారసు చేయబడలేదు. హిందూపురం: వి కె. వి. రామకృష్ణారెడ్డి, ఆదోని: తేల్చబడలేదు. కర్నూలు: తేల్చబడలేదు. గద్వాల: కె. రామేశ్వరరావు, మహబూబ్‌నగరం: జి. వెంకటస్వామి, హైదరాబాద్: డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, సికింద్రాబాద్: అహ్మద్ మొహియొద్దీన్, విశాఖపట్టణం: సంగెం లక్ష్మిబాయి, మెదక్: వి. హనుమంతరావు, నిజామాబాద్: హెచ్. సి. హెడా, ఆదిలాబాద్: జి. నారాయణరెడ్డి. కరీంనగరం: రమాపతిరావు, పెద్దపల్లి: ఎం. ఆర్. కృష్ణ, వరంగల్: జాకిర్ అలి, మహబూబాబాద్: ఇ. మధుసూధన్, ఖమ్మం: టి. లక్ష్మికాంతమ్మ, నల్లగొండ: కె. వెంకటరామారావు, మిర్యాలగూడ: వడ్డేపల్లి కాశీరామ్.

శాసనసభకు అభ్యర్థులు

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు 60 నియోజక వర్గాలు మినహా ఈ దిగువ అభ్యర్థులను వచ్చే ఎన్నికలలో పోటిచేయడానికి సెలక్టు చేసింది.

శ్రీకాకుళం జిల్లా:- ఇచ్ఛాపురం: కిర్తి చంద్రదేవ్, లెక్కలి: ఆర్.ఎల్. ఎన్. దొర, నరసన్నపేట: పొన్నన వీరన్ననాయుడు, పాతపట్నం: అత్మణదాస్, కొత్తూరు: పోతుల గున్నయ్య, నాగూరు: అడ్డాకుల లక్ష్మి నాయుడు. పార్వతీపురం: వి. చంద్రచూడామణి దేవ్, పాలిపెంట: దిప్పల పూరిదొర. సాలూరు: అల్లుయెరుకు నాయుడు, బలిజిపేట: వి.కృష్ణమూర్తి నాయుడు. పుంకూరు: వి సంగం నాయుడు, పాలకొండ: వి. నరసింహ అప్పారావు. నాగరి: కటకం అప్పారావు, శ్రీకాకుళం: ఆంధవారపు తవిటయ్య, షేర్ మహ్మద్‌పురం. టి చిరంజీవరావు. పొందూరు: కొత్త పల్లి పున్నయ్య, చీపురుపల్లి: ఎం. సత్యనారాయణరాజు.

విశాఖపట్టణం జిల్లా:- భోగపురం: కె అప్పన్నదొర, రామతీర్థం: జి.సూర్యనారాయణ, గజపతినగరం: టి. సన్యాసి నాయుడు. రేవిడి: సుంకర సత్యనారాయణ, భీమునిపట్నం: పి వి జి రాజు, విశాఖపట్టణం: ఎ. వి. శాస్త్రిరావు, కడిగి: ఎ. శ్రీరామమూర్తి, పర్వత వరసింగరావు. అనకాపల్లి: బుద్ధ అప్పారావు నాయుడు. చోడవరం: ఇ. సత్యనారాయణ. బొద్దం: అల్లు దగావాశారం, శృంగవరపుకోట: జి. ధర్మనాయుడు. మాడుగుల: డి. శ్రీరామమూర్తి. కొండకర్ల: ఎమ్. రామచంద్రరాజు. నర్సిపట్నం: రాజాసాగి సూర్యనారాయణరాజు, గోలుకొండకోట: నారాయణదొర, చింతపల్లి: దేవూరు కొండలరావు.

తూర్పుగోదావరిజిల్లా: పిఠాపురం: చోడి మల్లికార్జున, బూర్గుపాడి: బత్తిన సుబ్బారావు, రాజమండ్రి: పోతుల వీరభద్రరావు, జగ్గంపేట: వడ్డి ముత్యాలరావు, పెద్దాపురం: పతం పద్మనాభం, ప్రత్తిపాడు: పర్వత గురురాజు, తుని: రాజా వత్సవాయి వెంకట కృష్ణరాజ బహద్దర్, పిఠాపురం: ఆర్.వి.బి. సీతారామస్వామి, సామల్‌కోట: మహ్మద్ ఇస్మాయిల్, కాకినాడ: దండు భాస్కరరావు, కడప: ఆర్. తిరుపతిరావు. అనపర్తి: టి. ఎల్. ఎన్. రెడ్డి, పామర్రు: ఎస్. బి. పి. పట్టాభిరామారావు, కొత్తపేట: ఎం. వి. ఎస్. సుబ్బరాజు.

పశ్చిమ గోదావరి జిల్లా: నర్సాపురం: పరశాల శేషావతారం, పాలకొల్లు: అద్దేపల్లి ఎస్. మూర్తి, ఆచంట: దాసరి వెంకటాళ్ళు వెనుగొండ: జవ్వాది లక్ష్మయ్యనాయుడు, ఆత్మిలి: ఎవరూ సిఫారసు చేయబడలేదు. పెంటపాడు: ఎస్. వి పి మూర్తిరాజు, తణుకు: ఎం. హరిశ్చంద్ర ప్రసాద్, కొవ్వూరు: అల్లూరి బాపినీడు. గోపాలపురం: టి. వీరరాఘవులు, పోలవరం: పోతన అప్పారావు, చింతలపూడి: రేవలగడ్డ ఏసుపాదం, ఉండి: గోకరాజు రంగరాజు, భీమవరం: నాచు వెంకట్రామయ్య.

కృష్ణాజిల్లా:- కైకలూరు: కమ్మిలి అప్పారావు, గుడివాడ: వేముల కూర్మయ్య, అన్నవరం: కలపల సూర్యప్రకాశరావు, విజయవాడ: (రార్తు) మరుపిళ్ళ చిట్టి, మైలవరం: వెంకట సుబ్బయ్య. నందిగామ: బండి తిరుపతయ్య, జగ్గయ్యపేట. గాలెటి వెంకటేశ్వర్లు, నూజివీడు: మేకా రంగయప్పారావు. పుయ్యూరు: కాశాని వెంకటరత్నం, మల్లేశ్వరం: పి. పమ్మినేశ్వరరావు బందారు: రాళ్ళపల్లి అచ్యుతరామయ్య, అవనిగడ్డ: వై. శివరామప్రసాద్.

గుంటూరు జిల్లా:- కూచినపూడి: ఎ. భగవంతరావు. రేపల్లె: యారం చెన్నయ్య, వేమూరు: కల్లూరి చంద్రమౌళి, తెనాలి: అలపాటి వెంకట్రామయ్య, బాపట్ల: మంతెన సత్యవతి. చీరాల: ప్రగడ కోటయ్య, పరుచూరు: మోదుకూరి నారాయణరావు, పెద్దకాకాని: గుంటుపల్లి సూర్యనారాయణ, మంగళగిరి: తమ్మా రంగారెడ్డి గుంటూరు: ఎ.ఎస్. చలపతిరావు, పెద్దకూరపాడు: జి. రామస్వామిరెడ్డి: ఫిరంగిపురం: కాసు బ్రహ్మానందరెడ్డి. గురజాల: కొత్త వెంకటేశ్వర్లు, మాచెర్ల: కేశవ నాయక్, వినుకొండ: బి. అయప్రద, మార్టూరు: ఎస్. వెంటటేశ్వర్లు, అద్దంకి: బి. అప్పారావు, ఒంగోలు. ఎస్. నారపరెడ్డి, ముంతమత్తులపాడు: వేముల నాగరత్నమ్మ, దర్శి: కె. నాలాయణస్వామి, కనిగిరి: షేక్ మౌలాసాహెబ్, ఉదయగిరి: వెంకటరెడ్డి.

మహబూబ్‌నగరం జిల్లా:- కల్వకుర్తి: శాంతాబాయి, అచ్చంపేట: డాక్టర్ కె. నాగన్న, కొల్లాపూర్: కె. రంగదాస్, ఆలంపూర్: డి. మురళీధర్ రెడ్డి. గద్వాల: కృష్ణరామ్, భూపాల్ వనపర్తి: కుముదిని దేవి, ఆత్మకూర్: కె. జయలక్ష్మి, దేవమ్మ. మక్తల్: రామచంద్రరావు, కల్యాణి మాదూర్: ఇ జానప్ప. కోడంగల్: కె. అచ్యుతరెడ్డి, మహబూబ్‌నగర్: మహ్మద్ ఇబ్రాహీం, అలిబిడచర్ల: కె. జనార్ధన్ రెడ్డి నాగర్‌కర్నూలు: బి. మతేందర్ రావు

హైదరాబాద్ జిల్లా:- ముషీరాబాద్: టి. అంజయ్య సుల్తాన్‌బజారు: వి. కె. నాయక్, లేగంబజారు: కె. సీతయ్య గుప్తా. అసిఫ్‌నగర్: ఎమ్. ఎమ్. హాషిమ్, హైకోర్టు: బి. రామ్‌దేవ్, మలక్‌పేట్: మీర్ అహ్మద్ అలీఖాన్, యాకూత్‌పూరా. షహబుద్దీన్ అహ్మద్ ఖాన్, పత్తర్‌ఘట్టి: మాసూమా బేగం, సికింద్రాబాద్: కె. ఎస్. నారాయణ, హైదరాబాద్ తూర్పు: సుమిత్రాదేవి, జూబ్లిహిల్స్: రోడామిస్త్రీ, ఇబ్రాహింపట్నం: డాక్టర్ ఎమ్ ఎస్. లక్ష్మివర్సయ్య, మేడ్చల్: కె. వి. రంగారెడ్డి. చేవెళ్ళ, వి. రామారావు జహీరాబాద్: ఎం.చెన్నారెడ్డి, విశాఖాబాద్: అరిగె రామస్వామి.

మెదక్ జిల్లా:- జహీరాబాద్: బాగారెడ్డి. సద్యాపూర్: సి. జగన్నాథరావు, మెదక్: ఆర్. వెంకటేశ్వరరావు. రామాయంపేట: నర్సింహారెడ్డి దొమ్మట భాజా మొహియొద్దీన్ సిద్దిపేట: పి.వి రాజేశ్వరరావు

నిజామాబాద్:- యల్లారెడ్డి: టి. ఎస్. సదాలక్ష్మి బోధన్, కె వి-రెడ్డి. బాలకొండ: రంగారెడ్డి.

ఆదిలాబాద్:- ముధోల్ గోవిడి గంగారెడ్డి. నిర్మల్: పి- నర్సారెడ్డి, ఆదిలాబాద్, కె- అన్న బోత్, మాధవరెడ్డి. ఆసిఫాబాద్: కె- భీమ్‌రావు. లక్కెటిపేట: కె- వి- నరసింగరావు: సిర్‌పూర్: తేల్చబడలేదు చెన్నూరు: కె- రాజమల్లు-

కరీంనగరం జిల్లా:- మంథెని: పి.వి. నరసింహారావు, పెద్దపల్లి: ఖుట్టా రాజారామ్, సుల్తానాబాద్; వి రామచంద్రరావు, చొప్పదండి: బిందు రాములు, కరీంనగర్: కె. చొక్కారావు, ఇందుర్తి: బి లక్ష్మికాంతరావు.

వరంగల్ జిల్లా:- వరంగల్: ఎం, షకూర్ బేగ్, ధర్మసాగరం: టి. హయగ్రీవాచారి, ఘనపురం: బి. కేశవరెడ్డి, మోరిలాల్. మహమ్మద్ కమాలొద్దీన్ అహమద్, వరదన్నపేట: ఇ. వెంకట్రామ నరసయ్య, చిల్లంచర్ల: గండి మల్లికార్జునరావు, డోర్నకల్: ఎస్. రామచంద్రారెడ్డి, హనన్‌పర్తి: కె. కనకరత్నమ్మ, ములుగు: ఎమ్. కృష్ణ.

ఖమ్మంజిల్లా:- ఇల్లెందు: బి. సత్యనారాయణరావు, భద్రాచలం: పి. వాణి రామారావు, పాల్వంచ: కె. వెంకటరామారావు, సేంసూర్: జె. వెంగళరావు, మధిర: డి. వెంకయ్య, ఖమ్మం: టి. వెంకటప్పయ్య, పాలేరు: కె. సత్యయ్య.

నల్లగొండ జిల్లా:- సూర్యాపేట: యడ్ల గోపయ్య, రామన్నపేట: వి. పురుషోత్తంరెడ్డి, భువనగిరి: టి. లక్ష్మారెడ్డి, ఆలేరు: యోజనగంధి, చిన్నకొండూర్: కొండా లక్ష్మణ్ బాపూజీ. నక్రేకల్: సి. గోపాల్ రెడ్డి, హుజూర్ నగర్: ఎ వాసుదేవరావు, మిర్యాలగూడా: టి. కష్టారెడ్డి, పెద్దపూర్: నారాయణరెడ్డి దేవరకొండ: ఎం. లక్ష్మయ్య.

తక్కువ వ్యయంతో ఎన్నికయిన రోడ్లు

నిర్మించడానికి కొత్త పద్ధతులు

న్యూఢిల్లీ డిసెంబర్ 8

రోడ్ల నిర్మాణానికి తక్కువ వ్యయంతో కూడిన ప్రత్యామ్నాయ పద్ధతులను న్యూఢిల్లీలోని కేంద్ర రోడ్ల పరిశోధనా సంస్థ కనుగొన్నదని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు సభ్యుల సలహా సంఘ సమావేశాలలో ఇచట తెలియ చేశారు. ఆ శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అని యివి: శాస్త్రీయ పద్ధతులలో సహజంగా వున్న భూమిని బట్టుదిట్టం చేయడం, అందుకు స్థానికంగా లభ్యమయ్యే వాటిని వినియోగించడం, సిమెంటు కాంక్రీటు రోడ్ల విషయంలో కొంత సిమెంటుకు బదులు శాస్త్రీయ పద్ధతులలో కాల్చిన ఎర్రమట్టిని వినియోగించడం.

రోడ్ల నిర్మాణానికి సంబంధించిన కొత్త పద్ధతులను తెలియ చేయడానికి భారత ప్రభుత్వం ఒక కేంద్ర మదింపుల సంఘాన్ని నెలకొల్పింది. దేశంలో నిర్మించనున్న రోడ్లలో కనీసం నూటికి 25 వంతులు యీ కొత్త పద్ధతులను అనుసరించాలని కేంద్ర, రాష్ట్ర అధికారులకు ఉత్తర్వులు చేశారని కూడా తెలియ చేశారు.

సాంకేతిక విద్యా విస్తరణను గురించి ప్రస్తావిస్తూ ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్‌ను ఒక జూనియరు సాంకేతిక పాఠశాలను నెలకొల్పడం ప్రభుత్వ లక్ష్యమన్నారు తృతీయ ప్రణాళికలోని పథకాలన్నీ పూర్తిగా అమలు జరిగితే డిగ్రీ కోర్సులలోకి 19,870 మందికి డిప్లొమా కోర్సులలో 337,400 మందికి తృతీయ ప్రణాళికాలం ఆఖరుకు ప్రవేశం కల్పిస్తారనీ, తృతీయ ప్రణాళికలో సాంకేతిక విద్యకు కేంద్ర రంగంలో రు 70 కోట్లు, రాష్ట్రాల రంగంలో రు. 72 కోట్లు కేటాయించారనీ తెలియ చేశారు.

పారిశ్రామిక ఇంజినీరింగులో శిక్షణకు జాతీయ సంస్థను, ముద్రణ శాస్త్రంలో శిక్షణకు కేంద్ర సంస్థ నెలకొల్పడానికి పథకాలు ఖరారు అయినవనీ, అహమ్మదాబాదులో ఒకటి, కలకత్తాలో ఒకటి అఖిలభారత మేనేజిమెంటు సంస్థలను నెలకొల్పడానికి నిర్ణయించారనికూడా తెలియ చేశారు.

సాంకేతిక విద్యాసంస్థలలో అధ్యాపకుల కొరత తీర్చడానికి కేంద్ర ప్రభుత్వము 1959 లో డిగ్రీ కోర్సులకు అధ్యాపక శిక్షణ కార్యక్రమం అమలు జరిపింది. ఆ పథకం క్రింద 237 మంది అభ్యర్థులు 5 నిర్ణీత కేంద్రాలలో శిక్షణ పొందుతున్నారు 20 మంది శిక్షణ పూర్తి చేశారు. డిప్లొమా సంస్థలలో అధ్యాపకులకు శిక్షణ పథకం కూడా అమలు జరుగుతున్నది. మేధాశక్తి ఆర్థిక స్తోమతలనుబట్టి ఇచ్చే స్కాలర్‌షిప్పులు డిగ్రీ కోర్సులవిషయంలో 7040 మందికీ, డిప్లొమా కోర్సుల విషయంలో 5285 మందికి విస్తరింప చేశారు. ఈ సంవత్సరం కొత్తగా చేరిన విద్యార్థులకు డిగ్రీ కోర్సులవారికి 1160 డిప్లొమా కోర్సులవారికి 540 ఇచ్చారు. ప్రాంతీయ కళాశాలలు, ఉన్నత, సాంకేతిక విద్యాసంస్థలు, ఇతర కేంద్ర సంస్థలలో నూటికి 25 మందికి స్కాలరుషిప్పు లివ్వడానికి ఏర్పాట్లు చేశారు.

విద్యార్థుల వినిమయ స్కాలరుషిప్పుల పథకం

[illegible] సంస్థలు భారతీయవిద్యార్థులకు ఉన్నతవిద్య, పరిశోధనలకు [illegible] ప్రతి పథకపై యిచ్చే స్కాలరు షిప్పుల పథకాలు 800 తోడు ఈ మంత్రిత్వశాఖ అట్టి మూడు పథకాలను అమలు పరుస్తున్నది.

1951 లో కడప జిల్లాలోని కోడూరులో ఒకటి, తిరోరులోని పూనాలో ఒకటి. తంజావూరు జిల్లాలోని కొరుక్కుడిలో ఒకటి మొత్తం మూడు విజ్ఞాన మందిరాలు నెలకొల్పారు. వీటితో కలిపి ఇప్పుడు దేశంలో మొత్తం 14 విజ్ఞాన మందిరాలున్నాయి.

ఇంజినీరింగు కళాశాలలు, పాలిటెక్నికుల పరికరాలను అభివృద్ధిచేసే విషయంలో పరిశీలన జరపడానికి ఒక ప్రవీణుల సంఘాన్ని నెలకొల్పారు. వీలైనంత వరకూ దేశంలో తయారైన పరికరాలను తయారుచేయడానికి కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ సహకారంతో కృషి జరుగుతున్నది.

సోవియట్ ప్రెసిడెంట్

డిసెంబర్ 15 న ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, డిసెంబర్ 8

సోవియట్ ప్రెసిడెంట్ బ్రెజ్‌నెవ్ డిసెంబర్ 15 న ఇచటికి రాగలరు. భారత దేశంలో ఆయన 14 రోజులుంటారని అధికారికవ్యాపకటించబడింది

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదు రష్యాను దర్శించినపుడు అందజేసిన ఆహ్వానముపై ఆయన వస్తున్నారని తెలిసింది 14 రోజులు భారతదేశంలో నుండి డిసెంబర్ 29 నతిరిగివెళు జారట,

తమిళ్‌నాడ్ కాంగ్రెసు అభ్యర్థుల జాబితా

యీనెల 7 న ప్రకటింప బడునని వార్త

మద్రాసు, డిసెం 8

154 శాసనసభ, 23 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను తమిళనాడ్ కాంగ్రెసు నిన్న నికరపరచింది. మిగిలిన 52 శాసనసభ, 18 పార్లమెంటు స్థానాలకు యిటుపై అభ్యర్థులను నిర్ణయిస్తారట. కేంద్ర ఎన్నికల సంఘ ఆమోదాన్ని పొందేందుకయి అభ్యర్థుల జాబితాను తీసుకొని ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ రేపు ఢిల్లీవెళ్తారు. రోజూ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘ సభ్యులు సమావేశమవుతూ అంగీకారం కుదిరిన పేర్లను యెప్పటికప్పుడు ఢిల్లీకి తెలుపుతుంటారట. డిసెంబర్ 7 న అభ్యర్థుల తుదిజాబితా ప్రకటింప బడుతుంది. డిసెంబర్ 8 న కామరాజ్ మద్రాసుకు తిరిగివస్తారు.

ఆజాద్ కాశ్మీర్‌లో ఖుర్షీద్ పాలన

అబ్బాస్ వర్గం తీవ్రవ్యతిరేకత

జమ్మూ, డిసెంబర్ 8

పాక్ దురాక్రమిత కాశ్మీర్‌లో రాజకీయ పరిస్థితులధ్వాన్నముగా నున్నవని సమాచారమందింది ఆజాద్ కాశ్మీర్‌లో జరిగిన అధ్యక్ష యెన్నికకు అబ్బాస్ వర్గం యెదురుతిరిగిందట. పలుచోట్ల జరిగిన బహిరంగ సభలలో ఖుర్షీద్ పాలన విమర్శింపబడిందట. 6 గురు ప్రజాసాయకులు ముజఫరాబాదులో అరెస్టుచేయబడినట్లుగూడ యిచటికి సమాచారమందింది.

హెచ్. ఎస్. సి. ఫలితాలు

హైదరాబాదు, డిసెం 8

ఆంధ్రప్రదేశ్ సెకండరీ విద్యాబోర్డుచే గత అక్టోబర్‌లో నిర్వహించబడిన హెచ్ ఎస్ సి. పరీక్షా ఫలితాలు దిగువ నీయబడినవి:

పరీక్షలో మొత్తం 9426 గురు అభ్యర్థులు కూర్చున్నారు. అందు 11 గురు ప్రథమ శ్రేణిలోను 211 గురు ద్వితీయ శ్రేణిలోను, 888 గురు తృతీయ శ్రేణిలోను, 1111 గురు కంపార్టుమెంటల్‌లోను ఉత్తీర్ణులైనారు. మొత్తం ఉత్తీర్ణుల సంఖ్య 2221, ప్యాసయినవారి శాతం 23.5. ఫలితాలు ఆపివేయబడిన వారు పై సంఖ్యలో చేరరు.

ప్రథమ శ్రేణి

559 607 3507 6255 6257 7127 8091 8098 8107 8110 9473.

ద్వితీయ శ్రేణి

29 126 97 227 28 55 56 75 314 549 51 52 57 94 96 97 605 6 20 69 70 71 72 74 92 94 97 708 10 12 14 19 74 76 77 78 79 80 82 84 85 941 42 48 49 50 56 61.

1072 73 79 81 88 598 624.

2413 15 17 27 30 36 40 61 659 783 86 94 99 975 76

3143 94 95 99 212 508 18 24 25 31 33 48 57 732 37 39 862 70 72 74 82 94 98 900 5 15 25 33 57 69 70 85 95

4069 285 472 668 71 74 77 78 80 88 95 874 80 907 75 98 99

5017 39 327 34 37 48 579 627 44 46 55 61 64 84 706 34 861.

6135 244 53 54 59 73 315 18 36 518 743 56 57 67 85 886 911 14 19 21.

7030 31 40 90 100 7 18 25 29 32 34 35 37 46 56 75 210 29 390 600 702 870 77 84 85 999.

8015 17 88 94 96 461 605 63 739 913.

9049 87 90 95 136 47 239 60 72 436 78 843 941 76.

10250 309 10 412.

తృతీయ శ్రేణి

2 3 26 30 34 44 47 101 17 18 21 23 24 28 33 35 52 56 94 98 99 201 29 31 57 58 59 62 65 67 310 15 18 20 21 30 31 47 91 96 401 12 15 53 62 71 97 506 10 21 22 32 34 35 39 41 42 48 55 56 58 60 65 68 71 76 82 86 98 99 600 1 4 8 9 11 15 17 18 21 25 27 79 81 82 93 96 700 9 11 16 20 66 71 72 75 81 83 86 87 88 89 91 92 93 810 14 16 22 23 26 55 63 64 65 67 68 70 72 80 932 34 47 51 57 59 60 63 64 69 82 89 90 91 94.

1045 49 50 52 53 56 57 61 63 65 68 69 70 71 75 76 80 84 85 94 100 1 2 5 7 9 13 24 41 63 74 83 390 574 82 87 99 602 19 20 21 22 26 29 32 33 44 54 86 919 21 22.

2016 19 20 24 29 30 44 48 54 103 350 54 57 414 20 21 23 26 28 33 38 46 53 54 55 56 60 65 66 95 660 64 780 84 87 88 91 92 93 97 800 14 23 31 33 39 43 57 969 83 85 87 88.

(వివరపేజి చూడుడు)

గోవా, చైనా పరిస్థితులు సమగ్రంగా తెలుసు

యుద్ధం సమస్యలను తీర్చలేదని ప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

కలకత్తా, డిసెం 8

చైనా ఉత్తరసరిహద్దు దురాక్రమణ, గోవా పరిస్థితులు ప్రభుత్వానికి సమగ్రంగా తెలుసని, అట్టి పరిస్థితులనెదుర్కొనేందుకై యేమి చేయాలో ప్రభుత్వము యోచిస్తున్నదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిచట తెలిపారు.

యుద్ధాన్ని గూర్చి మాట్లాడుట చాలా తేలిక కాని యుద్ధం వస్తే పరిస్థితే వేరౌతుంది యింతవరకు రెండు ప్రపంచ సంగ్రామాలను చూశాం. యుద్ధమువల్ల కలుగునష్టాలేవో మనకు తెలుసు అయినానేడుమళ్ళీయుద్ధోన్మాదం ప్రబలుచున్నదన్నారుశ్రీనెహ్రూ

నిన్న ఇచటబహిరంగ సమావేశములో మాట్లాడుతూ చైనా, గోవా విషయంలో భారతదేశం చర్యలుతీసుకొనుట లేదని వచ్చిన విమర్శలను ప్రస్తావించి భారత దేశము శక్తిహీనమైనది కాదని, యితర దేశ శక్తులను చూచి భయపడుట లేదని, యే చర్య తీసుకున్నా యోచించి తీసుకోవాల్సి వుందని శ్రీ నెహ్రూ చెప్పారు.

నేడు ప్రపంచంలోయున్న పరిస్థితులను బట్టి చూస్తే యెచ్చోట యుద్ధం సంభవించినా అది పూర్తి ప్రపంచాన్ని ధ్వంసం చేయుటకు కారణ మౌతుంది. కనుక యుద్ధాన్ని నివారించుటకు భారత దేశం యత్నించుచున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి 78 వ జన్మదినోత్సవం

పలువురిచే అభినందనలు, శుభకాంక్షలు కానుకల సమర్పణ

న్యూఢిల్లీ, డిసెం 8

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాదును, ఆయన 78 వ జన్మదినోత్సవ సందర్భంలో రాజధాని నగరంలోని స్త్రీలు, పురుషులు, బాల బాలికలు కలుసుకొని తమ శుభాకాంక్షలను అభినందనలను తెలిపి పుష్పమాలలు పుష్ప గుచ్ఛాలు సమర్పించారు. డా॥ ప్రసాద్ గోధుమవన్నె ఖాదీకోటు ధరించి నూతనోత్సాహంతో ఉల్లాసంగా ప్రజలకు దర్శనమిచ్చారు. ఈ రోజున రాష్ట్రపతిని అందరూ కలుసుకొనుటకై ఆయన నివాసంలోకి ప్రవేశించుటకు వీలు కల్పించబడినది. డా॥ ప్రసాద్ మొగల్ గార్డెన్సులో నిలాన్సులో ఉదయ భానుకిరణాలుసోకుతుండగా రెండు గంటల సేపు పడక కుర్చీలో ఆసీనులై గడిపారు. ఆ సమయంలో ఆయనను చూడటానికి బారులుతీరి వేచివున్న స్త్రీ పురుషులతో బాల బాలికల సమూహాలతోను ఆ ప్రాంతమంతా కొత్త కాంతులతో కళకళలాడింది. మిత్రులు, అభిమానులు, ప్రముఖులు భక్తి ప్రపత్తులతో ఆదరంతో అందచేసిన జన్మదిన శుభాకాంక్షలను ముకుళిత హస్తులై స్వీకరించారాయన. ఈ శుభాకాంక్షలందజేయుటకు వచ్చిన వారిలో కొందరు ఆయనకు పుష్పమాలలు గుచ్ఛాలు సమర్పించారు. మరికొందరు యిలాంటి ఆనందకరమైన జన్మదినోత్సవాలు జరుపుకొంటూ చిరకాలం వర్ధిల్లాలని ఆశిస్తున్నామన్నారు.

పొదుగబడిన వెండి బరిణను జన్మదిన కానుకగా సమర్పించాడు. రాష్ట్రపతి భవన్ ఉద్యోగుల తరపున రూ. 777 లు పర్సును ప్రెసిడెంటు బాడిగార్డు కమాండెంట్ మేజర్ మీర్జా కుమారుడు హసన్ అనే మూడేండ్ల బాలుడు రాష్ట్రపతికి ఆయన పుట్టిన రోజు బహుమతిగా అందచేశాడు. ఈ మొత్తం వరద బాధితుల సహాయక కార్యక్రమాలకు వినియోగించబడుతుంది.

ప్రధాని శుభాకాంక్షలు

ప్రధాని శ్రీ నెహ్రూ కలకత్తా నుంచి విమానంలో నేటి మధ్యాహ్నం కొత్త ఢిల్లీ చేరారు. ఆయన విమానాశ్రయంనుంచే కారులో రాష్ట్రపతి భవనానికి వెళ్ళి డా॥ రాజేంద్ర ప్రసాద్‌ను అభినందించి పుష్ప గుచ్ఛాని సమర్పించి డా॥ ప్రసాద్ యెదుట ముకుళిత హస్తులై నిలబడ్డారు. వారు భయలు సుమారు 15 నిముషాలుపాటు అక్కడ గడిపారు.

రాష్ట్రపతిచే బాపూజీ ఆత్మకథ పారాయణ

డా॥ ప్రసాద్ పూజాదికాలతో తన దినచర్యను ప్రారంభించారు. మహాత్మాగాంధీ ఆత్మకథలో 20 పుటలను పారాయణచేసిన అనంతరం ఆయన తనను చూడవచ్చిన ప్రముఖులను కలుసుకొనుటకు ఉదయపు సమావేశ గదిలో ప్రవేశించారు.

రాష్ట్రపతిని ముందు అభినందించి జన్మదిన శుభాకాంక్షలు అందచేసిన ప్రముఖులు ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ. ఆయన వెంట కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి కేంద్ర మంత్రి వర్గ సభ్యులు, శ్రీమతి ఇందిరాగాంధి కలరు. శ్రీమతి ఇందిరాగాంధితో ఆమె కుమారుడు రాజీవ్ వచ్చి భారత అధ్యక్షులు డా॥ ప్రసాద్‌కు ఒక పుష్ప గుచ్ఛమును గోధుమ వన్నెరాయి

సమితి, కటాంగా సైనికుల గల్లంతు

ఎలిజబెత్‌విల్లి, డిసెం 8

గతరాత్రి సంఘటనల తర్వాత వదకొండుగురు సమితి సైనికులు కన్పించడంలేదు. వీరిలో ఏడుగురు స్వీడ్‌లు, ఇద్దరు నార్వేజియన్‌లు. ఒక ఇటాలియన్. ఒక అర్జంటైన్ ఉన్నాడు. ఈ సంఘటనల అనంతరం ఇరువదిమంది కటాంగా సైనికులు గూడా కన్పించడంలేదని కటాంగా విదేశాంగమంత్రి తెలుపుతున్నాడు. కటాంగా సైన్యం అప్రమత్తంగా ఉంచబడినది.

మూడవ ప్రణాళికలో సాంఘిక సంక్షేమ పథకాలు

శ్రీ పిడతల రంగారెడ్డి,
(ప్రణాళికా సమాచార శాఖల మంత్రి)

ఐశ్వర్యంతో తులతూగుతూ, ఆరోగ్యంగా, సుఖంగా ఉన్న వారు ఎప్పుడో ఒకప్పుడు దయాబుద్ధితో కష్టబడుతున్న వారికి దాన ధర్మాలు చేయటమే సంఘసేవ అనుకునే రోజులు ఉండి ఉండవచ్చు. కాని రాను రాను సంఘసేవ అనే మాటకు అర్థం బాగా పెరిగిపోయింది. ఇప్పటి ప్రణాళికా యుగంలో అన్నిటితో పాటు సంఘంలో లోపాలను సరిదిద్ది అన్ని రకాల వారికి చక్కని బాటలు నిర్మించటం జాతి బాధ్యత అయింది. అందుచేత జాతీయ ప్రణాళికలలో సాంఘికసంక్షేమ కార్యక్రమం ప్రాధాన్యత పొందటమే కాకుండా క్రమ క్రమంగా విస్తృతమవుతూ వచ్చింది. రెండవ ప్రణాళికలో పదిహేను కోట్ల రూపాయలు దీనికై ఖర్చు పెట్టితే మూడవ ప్రణాళిక కేటాయింపు రూ. 28 కోట్లు. ఇందులో రు 16 కోట్లు కేంద్రం చేయవలసిన వ్యయం, మిగిలిన రూ 12 కోట్లు రాష్ట్రాల ఖర్చు. కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ ద్వారా దేశంలో వివిధ సంస్థలకు లభించే ధన సహాయం, సంక్షేమ విస్తరణ పథకాలు మొదలైన కార్యక్రమానికే రూ 12 కోట్లు కేటాయించారు. బాలల శ్రేయస్సుకు, పనిపాపల చదువు సౌకర్యాలకు కొన్ని పథకాలు మూడు కోట్ల రూపాయల వ్యయంతో అమలు పెడతారు. ఇతర కార్యక్రమంలో వృద్ధులు, నిస్సహాయులు అయిన పౌరులకు తోడ్పడటానికి గూడా కొన్ని కొత్త పథకాలు తయారవుతున్నవి.

ఆంధ్రప్రదేశ్‌లో మూడవ ప్రణాళికలో సాంఘిక సంక్షేమ కార్యక్రమానికి 38 లక్షల 9 వేల రూపాయలు ఖర్చు చేయదలచారు. ఇందులో యీ మొదటి సంవత్సరం ఖర్చు 15 లక్షల 39 వేల రూపాయలు.

బీద కుటుంబాలకు చెందిన వితంతువులు, నిస్సహాయులు అయిన వనితలకు రక్షణగా ఏర్పాటయిన సేవాసదనాలు ఇంకా విస్తరింపజేయవలసి ఉంది. అనంతపురం, కన్నాపురంలో ఉన్న సదనాలకు భవన నిర్మాణం జరుగుతుంది. స్త్రీ సంక్షేమ పథకాలను శీఘ్రతరంగా అమలు జరపటానికి ప్రతి జిల్లాలోను ప్రొత్త ఆఫీసర్లు నియమింపబడతారు. అనధికార సంఘాలకు గ్రాంటులు ఇవ్వడానికి ఆరు లక్షల 88 వేల రూపాయలు కేటాయింపబడ్డవి. రాష్ట్రంలో ఇప్పుడున్న పది సంక్షేమ విస్తరణ పథకాలు రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంఘం అధ్వర్యాన నడుస్తున్నవి. వీటికై యీ ఆర్థిక సంవత్సరంలో ఒక లక్ష 88 వేల రూపాయలు ఖర్చవుతవి.

బాలల సంక్షేమం కోసం 15 లక్షల ఖర్చుతో 12 బాల సదనాలు స్థాపించబడుతవి. ఇవిగాక తల్లులకు పిల్లల పెంపకాన్ని గురించి నిపుణుల సలహాలు అందించటానికై మూడు క్లినిక్కులు గూడా స్థాపించబడతవి. బాల బాలికలకు ఆటపాటల్లో సాంస్కృతిక విషయాల్లో ఉత్సాహం కలుగజేయటానికి 28 బాల విహారాలు నెలకొల్పబడతవి. వీటికి ఐదులక్షల రూపాయలు ఖర్చవుతవి.

కారాగారాలు మొదలైన వాటి నుండి మళ్ళీ సంఘంలో శాంతంగా జీవనం చేయగలిగేవరకు వారికి తగు సదుపాయం కలిగించేందుకు స్టేట్ హోమ్స్ అని, డిస్ట్రిక్టు షెల్టర్స్ అని రాష్ట్రంలో ఎర్పడ్డవి. వీటిని నడపటమే కాకుండా మూడవ ప్రణాళికాకాలంలో ఇంకొక స్టేట్ హోమ్, మరి నాలుగు డిస్ట్రిక్టు షెల్టర్లు నెలకొల్పబడతవి. యుక్తవయస్సు రానివారు కూడా కొన్ని నేరాలుచేసి శిక్షింపబడుతుంటారు. వీళ్ళని సీనియర్, జూనియర్ సర్టిఫైడ్ స్కూళ్ళు అనే సంస్థలకు పంపుతారు. ఇప్పుడు అలాంటి సంస్థలు మన రాష్ట్రంలో లేకపోవటం వల్ల యీ విషయంలో మద్రాసు, మైసూరు రాష్ట్రాల మీద ఆధారపడివున్నాయి. మూడవ ప్రణాళికాకాలంలో మన రాష్ట్రంలో కూడా కొలురకోసం ఒక జూనియర్ సర్టిఫైడ్ స్కూలు, యువకులైన నేరస్థులకు ఒక సీనియర్ సర్టిఫైడ్ స్కూలు స్థాపించబడతవి. డెత్రైళ్ళపట్టాటి నిస్సహాయులైవున్న వృద్ధులకు పించను లియ్యకలేనని ప్రభుత్వం నిశ్చయించింది. దీనికోసం ప్రణాళికలో 25 లక్షలు కేటాయించబడ్డవి.

ఖిషాటనవల్ల జీవించేందుకి గూడా ఒక సక్రమమైన ఏర్పాటు జరగటం అత్యవసరం. వాళ్ళ సంఖ్యే కాకుండా, ప్రజలకు గూడా ఎక్కడబడితే అక్కడ విచ్చలగాండ్లెదురై చేతులు చాచుతూవుండటమనే చిరాకుగూడా తప్పించవలసి ఉంది. విచ్చలగాళ్లలో కాళ్ళూ చేతులూ బాగావున్న వారికి తగినపని చూపిస్తే చేయగలుగుతారు. భిక్షుక సదనాలేర్పరచి యిలాంటి సహాయం చేయవలెననే నిశ్చయం జరిగింది. మూడవ ప్రణాళిక క్రింద రెండున్నర లక్షల రూపాయలిందుకు ఖర్చవుతవి

విముక్త జాతులు, పెద్దూళ్లు తరగతులు, ఇతర వెనుకబడిన తరగతుల వారి శ్రేయస్సుకోసం ప్రత్యేకంగా మూడవ ప్రణాళికలో రూ 232లక్షల 30 వేలు ఖర్చుఅవుతవి దీంట్లో యీ సంవత్సరం వ్యయం రూ 38 లక్షల 70 వేలు.

విముక్త జాతులవారు కుటీర పరిశ్రమలు నెలకొల్పుకోటానికి ప్రభుత్వం ధన సహాయం చేస్తుంది. శ్రాళ్ళు వేసే యంత్రాలు, తేనెటీగల పెంపెలు కూడా వారికి సప్లయి చేయబడతవి. వ్యవసాయానికి కావలసిన పనిముట్లు, ఎడ్లు, మొదలయినవి సమకూర్చటమే కాక, నీటి సప్లయికోసం బావులు మరమ్మతు చేయటం, పంపు సెట్లు ఏర్పాటుకూడా జరుగుతుంది. 1249 ఇండ్లు కట్టుకోటానికి వ్యక్తిగతంగా ఋణాలివ్వబడతవి.

ఎనిమిదివేల హరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇస్తారు. కొత్తగా 19 ప్రభుత్వ హాస్టళ్ళు నెలకొల్పటమే కాకుండా, ప్రయివేటు సంస్థలు నడిపే హరిజన హాస్టళ్లలో 4,000 మందికి బోర్డింగ్ గ్రాంటు ఇస్తారు. హరిజన విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, పుస్తకాలు పలకలు మొదలైనవి సప్లయి చేయడానికి మూడవ ప్రణాళికలో రు 8 లక్షలు కేటాయింపబడ్డవి. దీని వల్ల 35 000 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. చేతి పరిశ్రమలలో నిమగ్నులైన 6,000 కుటుంబాలకు కావలసిన ముడి పదార్థాలు, పనిముట్లు దొరుకుతవి. హరిజన వాడల్లో 750 బావులు త్రవ్వుతారు బీదవారైన హరిజనులకు 4 375 ఇండ్లు కట్టుకోటానికి ధన సహాయం లభిస్తుంది. ఇంకా హరిజనులకు గృహ నిర్మాణంకోసం 25,000 స్థలాలు ఏర్పాటు చేస్తారు. అపరిశుభ్రమైన పనులలో వున్న వారి పరిస్థితులు బాగు చేయటానికి. పాకీ బక్కెట్లు తలమీద మోసుకుపోయే అలవాటు రద్దుచేయటానికి చర్య తీసుకోబడుతుంది.

ఇతర వెనుకబడిన తరగతులవారి బిడ్డలకు గూడా 2,000 స్కాలర్ షిప్పులు మంజూరవుతవి బడి పిల్లలకు మధ్యాహ్నభోజన సదుపాయం చేయబడుతుంది. వడంగం, కమ్మరి పని మొదలైన పరిశ్రమల మీద ఆధారపడిన 2,000 కుటుంబాలకు సహాయం లభిస్తుంది. ఈ విధంగా 33 ప్రత్యేక పథకాల క్రింద వీటికి సహాయం దొరుకుతుంది.

గిరిజనుల అభివృద్ధికోసం క్రిందటి రెండు ప్రణాళికలలో విరివిగా కార్యక్రమం జరిగింది. మూడో ప్రణాళికలో వీరికోసం రూ 304 లక్షల 61 వేలు కేటాయించబడ్డవి. దీంట్లో 1961-62 లో ఖర్చయ్యేది రూ 58 లక్షల 10 వేలు.

గిరిజనులకోసం ఏర్పడే ప్రాథమిక పాఠశాలల్లో వ్యవసాయం, అడవుల్లో వస్తువులను సేకరించటంలో, ప్రాంతీయ కుటీర పరిశ్రమలకు సంబంధించిన శిక్షణ కూడా ఉండాలి. ఇందుకు తగ్గ ఉపాధ్యాయులను తర్ఫీదు చెయ్యాలి. గిరిజనులు తమ బిడ్డలను బళ్ళోకి పంపేట్టు చేయాలంటే పుస్తకాలు, బట్టలూ మొదలైనవి సప్లయి చేయటమే కాకుండా మధ్యాహ్నభోజన సదుపాయంకూడా చేయాలి. స్కాలర్ షిప్పులు, హాస్టలు వసతి, పరీక్ష ఫీజు మొదలైనవి కూడా వారికివ్వవలసి ఉంది ఇందుకోసం, మూడవ ప్రణాళికాకాలంలో ఇదివరకు నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలను వృద్ధి చేయటమే కాకుండా క్రొత్తగా తొమ్మిదింటిని ప్రారంభించి వాటికి భవన నిర్మాణం గూడా చేయటానికి సంకల్పించబడింది. 30 హాస్టళ్ళు తెరవబడతవి 12 000 విద్యార్థులకు మధ్యాహ్నభోజన సదుపాయం ఏర్పడుతుంది. 1 65,000 మంది కొండజాతి పిల్లలకు దుస్తులు, పుస్తకాలు కొనుక్కోటానికి ధనసహాయం చేయబడుతుంది హాస్టలు భవనాలు క్రొత్తగా ముప్పయి నిర్మించబడతవి శిక్షితులైన ఉపాధ్యాయులు ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేయటానికి వీలుగా వారికై 400 ఇండు నిర్మించబడతవి. ఈ కార్యక్రమానికి రూ 40 లక్షలు ఖర్చవుతవి. గిరిజనప్రాంతంలో వ్యవసాయ పద్ధతులు జాగుపరచటానికి మంచి అవకాశం ఉన్నది. ఇందుకు ప్రస్తుతం నడుస్తున్న ప్రదర్శన కేంద్రాలేగాక, ఇంకా మూడు పైలట్ కేంద్రాలు ప్రారంభించబడతవి. వ్యవసాయ పద్ధతులు ప్రదర్శించే మేస్త్రీలుగా 30 మంది గిరిజనులకు శిక్షణ ఇస్తారు. ఇదేమాదిరి 120మంది గిరిజనులకు తోటలు పెంచటంలో శిక్షణ యియ్యబడుతుంది. 376 కుటుంబాలకు వాగళ్ళు. ఎద్దుబండ్లు సప్లయి చేయబడతవి. ఈ పనులన్నిటికీ రూ13 లక్షలు వ్యయమవుతుంది.

చెంచువారికి సరియైన వస్త్రధారణం అలవరచవలసి ఉంది. ఇందుకు వారికిదుస్తులు సప్లయి చేయటానికి లూ 5లక్షలు ఖర్చవుతవి. అడవుల్లో దొరికే వస్తువులతో లాభకరమైన పరిశ్రమలు నడుపుకోవచ్చు. గిరిజనులకి వృత్తులు నేర్పటానికి శిక్షణా కేంద్రాలునడుపబడుతున్నవి. మూడవ ప్రణాళికాకాలంలో కొత్తగా ఏడు కేంద్రాలు వడ్రంగంలోనూ, చాపలు నేయటంలో ఒకటి, దర్జీపనికి ఒకటి. వీడీల తయారీకి ఒకటి ప్రారంభించబడతవి. పట్టుపరిశ్రమకోసం విశాఖపట్నం జిల్లా చింతపల్లిలోరూ. 4లక్షలఖర్చులో ఒకపథకం అమలు పెట్టబడుతుంది. ఇలా కుటీరపరిశ్రమల వృద్ధికి రూ.15 లక్షలవుతుంది.

గిరిజనుల సౌకర్యంకోసం కొత్తగా రోడ్లు నిర్మించటానికి చిన్నచిన్న నీటి పారుదల సౌకర్యాలు, వైద్యశాలలు మొదలైనవి ఏర్పరచటానికి గూడా పథకాలున్నవి. గిరిజనులకోసం ఏర్పడ్డ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనే సంస్థ ఇప్పుడు నాలుగు జిల్లాలలోనే పనిచేస్తుంది. దీని కార్యక్రమం రాష్ట్రమంతటికీ వ్యాపిస్తుంది. భోగాయితోలో ఉన్న మూడిరి అటవీ కార్మిక సహకార సంఘాలు మన రాష్ట్రంలో కూడా నెలకొల్పాలని సంకల్పించాం.

నౌకల వేగాన్ని కొలవడానికి రాడార్

బ్రిటిష్ శాస్త్రవేత్తల పరిశోధన

లండన్, డిసెం 3

ఓడలు ఎంత వేగంగా పోయేదీ రాడార్ సిగ్నల్స్ సహాయంతో తేల్చే పద్ధతిని బ్రిటిష్ నౌకా నిర్మాణ పరిశోధన సంస్థ తాలూకు శాస్త్రవేత్తలు రూపొందుతున్నారు. ఇప్పుడు అమలులో ఉన్న పద్ధతికి చాలా ఎక్కువ ఖర్చవుతుంది. ఈ విధంగా ఒక ఓడ వేగమును నిర్ణయించితే ఇక ముందు నిర్మించబోయే ఓడల నమూనా రూపొందించడం సులభమవుతుంది. అందుకుకూడా ఉపయోగపడుతుంది ఈ పద్ధతి.

లండన్‌లో రవాణా రద్దీ

దర్యాప్తు

విస్తృత లండన్ నగరంలో రవాణా రద్దీ దర్యాప్తు పై 5,00,000ల ఖర్చుతో త్వరలో జరుగునున్నది. లండన్ నగరంలో 50,000ల మంది ఇండ్ల యజమానులు వారిలో 45,000ల మందికి మోటారు కార్లున్నవి. ఫిబ్రవరిలో వారిని అధికారులు కలుసుకుని వివరాలు సేకరించే పని ప్రారంభమవుతుంది.

అటు తరువాత మూడు నెలలకు 15,000 మంది డ్రైవర్లతో ఇంటర్వ్యూలు జరుపుతారు.

90,00,000ల జనాభా ఉన్న 100 చదరపు మైళ్ళ ప్రాంతంనుంచి ఈ ఇంటి యజమానుల జాబితాను తయారు చేసినారు.

విజయవాడ పట్టణ మాంస వర్తకుల సంఘం

విజయవాడ, డిసెం 3

ఎం. ఏ. లతీఫ్ ఆజాద్ ఆధిపత్యమున గత నెల 23న విజయవాడ మాంస వర్తకుల సంఘం ప్రారంభోత్సవం ఇస్లాంపేట హమీద్‌వీధి చౌక్‌లో సంఘాధ్యక్షులు శ్రీ హాజీ మల్లిక్ అహమ్మద్ సాహెబ్ అధ్యక్షతను జరిగింది. అల్పాహార విందు తదనంతరం లెజిస్లేటివ్ కౌన్సిలు ఉపాధ్యక్షులు శ్రీ సుబ్బరాజు పతాకారోహణోత్సవం జరిపారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు సర్దార్ శ్రీ మరుపిళ్ళచిట్టి సభను ప్రారంభించారు. సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు ప్రసంగించారు. సంఘ కార్యదర్శి షేక్ బాలే సాహెబ్ సంఘం యెదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. శ్రీమతి కె. అచ్చమాంబ (ఎం. పి) ఈ సంఘీయుల వర్తకం అభివృద్ధిఅయ్యే సమస్యల్ని వివరించారు శ్రీ డాక్టరు టి. బి. ఎస్. చలపతిరావు సంఘం యెదుర్కొంటున్న సమస్యల్ని యెలా పరిష్కరించుకోవాలో వివరించారు. శ్రీ పిళ్లా వేంకటరత్నకవి జనాబ్ ఆలీబేగ్ సాహెబ్‌గార్లు సంఘాభివృద్ధిగురించి చక్కని సూచనలుచేశారు.

(స్వ.వి)

ప్రణాళికా గోష్ఠి

హిందూ కాలేజీలో

(స్వ. విలేఖరి)

గుంటూరు, డిసెం 3

హిందూ కళాశాలలో ప్లానింగ్ ఫోరమ్ ఆధ్వర్యాన, ప్రణాళికా గోష్ఠి ఒకటి, ప్రాంతీయ పబ్లిసిటీ అధికారి వి. వి. హెచ్. రావు అధ్యక్షతన జరిగింది.

సభా ప్రారంభంలో హిందూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్బారావు స్వాగత వచనాలు పలికారు.

శ్రీ సి. వి. హెచ్. రావు మాట్లాడుచూ, సమాజంలో ప్రతి వ్యక్తికి అవసరమైనంత తిండిని, గుడ్డను, గృహ వసతిని కల్పించవేయాలనే సంకల్పంతో ఈ మూడవ ప్రణాళికలో ఎక్కువ ధనం వ్యయంగా నున్నదనీ, సోషలిస్టు తరహా సమాజ నిర్మాణమంటే ఈలాంటివి పుష్కలంగా లభింపచేయటం తప్ప వేరుగాదని అన్నారు.

అందరికీ జీవనోపాధి గల్గించగల మార్గాలను కల్పించవలయటానికి, నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం ద్వారా నూటికి 80 మంది బాల బాలికలకు ఉచిత విద్య నలవడ జేయటానికి, ఆర్థిక సంబంధమైన వ్యత్యాసాలను తగ్గించటానికి, ఈ మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వెనుకటి కన్నా ఎక్కువగా ధన వ్యయం జరుగనున్నదనీ, స్థూలంగా ఈ ప్రణాళిక లక్ష్యాలైన వానిని విజయవంతం చేయటానికి ప్రజలందరూ కృషి చేయాలనీ, శ్రీ సి. వి. హెచ్. రావు అన్నారు.

శ్రీయుతులు బి. యస్. మూర్తి, జె. బి. విలియమ్సు మునిసిపల్ కమిషనర్. బి. శ్రీ సూర్యనారాయణ, ప్రభృతులు ప్రణాళికా కార్యక్రమాలను గూర్చి ఉపన్యసించారు.

వందన సమర్పణతో సభ ముగిసింది.

సత్తెనపల్లిలో కవి సన్మానం

సత్తెనపల్లిలో వీరయాద్య వాఙ్మయ సమితి ఆధ్వర్యాన శ్రీ వానిరెడ్డి సుబ్బయ్య కవీంద్రులకు సన్మానం జరిగింది. హిందూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వల్లభ జోన్యుల సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ బి. వెంకటరావు స్వాగత వచనాలు పలికారు.

సభను శ్రీ తుమ్మల సీతారామమూర్తి ప్రారంభిస్తూ శ్రీ సుబ్బయ్యగారు శాలివాహన సప్తశతి, భామినీ విలాసం అను గ్రంథాలను మహోత్కృష్టంగా తెలుగులోనికి అనువదించారనీ, శ్రీ వానిరెడ్డి వారి వంశం కవితా పోషణకు ఎంత పేరెన్నికగన్నదో కవితా సృష్టికిగూడ అంత ప్రసిద్ధిగన్నదనీ అన్నారు. ఆంధ్రీకరణలో శ్రీ సుబ్బయ్యగారు మూలానికి మెరుగు పెట్టారనీ, సంస్కృతం ఎంత పాళ్ళల్లో వాడాల్సిందీ, తెలుగు ఎంత పాళ్ళల్లో వాడాల్సిందీ శ్రీ సుబ్బయ్యగారి బాగా తెలుసుననీ అన్నారు.

శ్రీ వల్లభ జోన్యుల సుబ్బారావు మాట్లాడుచూ శ్రీ వానిరెడ్డి సుబ్బయ్యగారి శైలి చాలా అందమైనదనీ, స్వతంత్ర రచనలు బారు వెలువరించాలనీ, స్వతంత్ర రచనలు దేశానికి చాలా అవసరమనీ అన్నారు.

శ్రీ జి. వి. కృష్ణారావు మాట్లాడుచూ, శ్రీ సుబ్బయ్యగారిలా చక్కని పద్యరచన చేసేవారు, వేళ్ళమీద లెక్కపెట్ట గల్గినంత మంది మాత్రమే దేశంలో గలరని అన్నారు. "కవిత్వమంటే ఇదేనని; తదితరమైనది కాదనటం, శాస్త్ర దృష్ట్యాగూడ సరి అయినది కాదు. కవిత్వమంటే ఏది అని ప్రశ్నిస్తే, దాన్ని హృదయమే చెబుతుంది. విశిష్ట రసానుభూతిని గల్గించాలి. ఇది వ్రాయండి, అది వ్రాయండి అని చెప్పటం సరిఅయినదిగాదు" అని గూడా ఆయన అన్నారు.

శ్రీ జె. మాధవరామశర్మ మాట్లాడుచూ, శ్రీ సుబ్బయ్యగారి గాథా సప్తశతి గొప్పదని అన్నారు.

శ్రీ వావిలాల సోమయాజులు మాట్లాడుచూ, సప్తశతి, భామినీ విలాసం వంటివి ఆంధ్రీకరించటం చాలా కష్టమనీ, అది ఒక పరీక్ష వంటిదనీ అన్నారు.

శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజుగారు శ్రీ వానిరెడ్డి సుబ్బయ్య కవిగారిని దుశ్శాలువలతో సత్కరించారు.

శ్రీయుతులు చింతలపాటి నరసింహ దీక్షితశర్మ, జి. సి. బసవరాజుగారలు ప్రశంసా పద్యాలను చదివారు.

శ్రీ ఆవుల గోపాలమూర్తి ప్రసంగిస్తూ, సరిఅయిన కవిత్వం రావాలంటే, సరిఅయిన విమర్శ రావాలనీ, అంతేగాక విమర్శను భరించే సమృదయత్వ మలవరచుకోవాలనీ, అలా విమర్శచేసే కొనగల లక్షణం శ్రీ సుబ్బయ్యగారిలో గలదనీ, తన విమర్శ గుణాన్ని తన రచనలమీదనే ప్రసరింపచేసే కొనటంవల్ల శ్రీ సుబ్బయ్య చక్కని కావ్యాలు వ్రాయగల్గుచున్నారనీ, అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ. మాట్లాడుచూ, ఎవ్వరూ అనువాదాలు ప్రాస్తుంటే మనకు చివరకు అనువాదాలు మాత్రమే మిగులుతవనీ, ఆ ప్రమాదం రానీయకుండా చూచుకోవాలనీ అన్నారు.

వందన సమర్పణతో సభ ముగిసింది.

యువజనకాంగ్రెసు మండల కార్యకర్తల సమావేశము

తిప్పర్తిలో

నల్లగొండ, డిసెం 3

తిప్పర్తి మండల యువజన కాంగ్రెసు కార్యాలయమును జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ శంకర్ రావు ప్రారంభోత్సవం చేసినారు. తరువాత జరిగిన కార్యకర్తల సమావేశమునకు తాలూకా యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి అధ్యక్ష వహించారు. సమావేశములో శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూ యువకులు వయోజన రాత్రి పాఠశాలలు స్థాపించి సమర్థతతో నిర్వహించాలని చెప్పినారు. శ్రీ సయ్యద్ లతీఫ్ మాస్టర్ మాట్లాడుతు ఆర్థిక స్వాతంత్ర్యము కొరకు మనము పాటుపడాలని చెప్పినారు. డాక్టర్ నజీరుద్దీన్ బండిట్‌జి నాయకత్వాన్ని బలపరిచి, మన దేశమును పటిష్టం చేసుకోవాలన్నారు. శ్రీ శంకర్ రావు మాట్లాడుతు భావి భారత భవిష్యత్తు నేటి యువకులపై ఆధారపడియున్నదని కుల, మతతత్వములకు లోనుకాకుండా జాతి, మత భేదములు మాని, దేశ సౌభాగ్యానికి పాటుపడాలని చెప్పినారు. శ్రీ ప్రతాపరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసమిస్తూ యువకులలో విశ్వాసము, త్యాగము, ఐకమత్యము ఎల్లవేళల మూర్తీభవించి ఉండాలని నుడివినారు. ఆరువది సంవత్సరముల శాంతియుత పోరాటం అనంతరము సంపాదించిన దేవ స్వాతంత్ర్యాన్ని రక్షించే బాధ్యత యువకులమైన మనపైన ఉన్నదని, చైనా, పాకిస్తాన్ దేశాల దుష్టచింతనలను వేయి కళ్ళతో కనిపెట్టి ఉండాలని చెప్పినారు. మరియు చైనా, రష్యా దేశాలకు పంచమాంగ దళముగ వ్యవహరిస్తున్న కమ్యూనిస్టులను రానున్న సాధారణ ఎన్నికలలో ఓడించి, కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించాలని కోరినారు. పంచవర్ష ప్రణాళిక విజయానికి తోడ్పడాలని కోరినారు. శ్రీ రంగారెడ్డి కృతజ్ఞతలతో సభ ముగిసినది.

.....

శ్రీ చరణ్ సింగ్‌కు అపూర్వ బహుమతి

లండన్, డిసెం 3

బ్రిటన్‌లోని భారతీయులెవరికీ ఇదివరకు లభించని బహుమతి శ్రీ చరణ్ సింగ్ అనే బస్సు డ్రైవరుకు ఇప్పుడు లభించినది. 12,50,000 మంది సభ్యులున్న ట్రాన్స్‌పోర్టు జనరల్ వర్కర్స్ యూనియన్ అవార్డులభించినది. శ్రీ చరణ్ సింగ్‌కు బ్రిటన్‌లోని కార్మిక సంఘములన్నింటిలో పెద్దది ఈ సంఘము.

కార్మిక సంఘం ఏర్పాటు చేసిన తరగతులలో ప్రశంసాపత్రము లభించినది శ్రీ సింగ్‌కు.

న్యూ కాజిల్ - అపాన్ - టైన్ పారిశ్రామిక నగరము చాలా రద్దీగా ఉంటవి. ఆ నగరములో జాగ్రత్తగా బస్సు నడిపినందుకు ధ్రువ పత్రములు లభించిన డ్రైవర్లలో శ్రీ చరణ్ సింగ్ ఒకరు. ఆ నగరములో బస్సు డ్రైవర్‌గా మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. పంజాబ్ - హోషియార్‌పూర్ జిల్లాలో స్వస్థలము. 20 సంవత్సరాలు సైన్యంలో పనిచేసి 1958 ఏప్రిల్‌లో బ్రిటన్‌కువెళ్ళినారు.

కార్మికసంఘ సభ్యులలో ఒకరికి ఇటువంటి ధ్రువపత్రం లభించడం అపూర్వమైన సంగతి. కార్మికసంఘం పాఠశాలలో శ్రీ సింగ్‌కు నూటికి 94 మార్కులు వచ్చినవి. న్యూ కాజిల్ - అపాన్ - టైన్ బస్సు శాఖలో 15 మంది భారతీయులు పనిచేస్తున్నారు.

.....

విదేశాలకు బ్రిటన్ సహాయం

పౌ॥ 15,25,00,000

లండన్, డిసెం 3

కామన్వెల్తు దేశాలకూ, తదితర దేశాలకూ ఆర్థిక సాంకేతిక సహాయంగా 1960-61లో 15,25,00,000 పౌనులు బ్రిటన్ వెచ్చించినది. ప్రభుత్వ వివరాల సంపుటిలోఉన్నది. 1959 60 లో కంటె పౌ॥ 2,20,00,009 లు ఎక్కువ ఖర్చుచేసినది. ఈ పద్దున బ్రిటిష్ ప్రభుత్వం 1960-61 లో.

వింతలు-విశేషాలు:

రెడీమేడ్ ఇళ్ళు

తినడానికి తిండి, కట్టడానికి బట్ట, తల దాచుకోడానికి ఇళ్ళు ఇవి ప్రతి జీవికి తప్పనిసరిగా అవసరమయినవి. మన దేశంలో అన్ని నగరాలలోనూ కూడా ఏదో ఒక హోటల్ లో భోజనము, ఏదో ఒక కొట్టులో కావల్సిన వస్త్రాలు దొరుకుతాయి. కాని రెడీమేడ్ యిళ్ళు మాత్రము మనకు యింకా ఎక్కడా లభించడము లేదు.

జర్మనీలో "కోలోన్"లో మనకు కావల్సిన పద్ధతిలో పూర్తిగా తయారయిన ఇళ్లు లభిస్తాయి. వీటిని కొట్టుకు వెళ్ళి ఆర్డరిస్తే, వారు వచ్చి మన స్థలంలో ఇళ్ళు ఏర్పాటు చేసి వెడతారు. సాధారణంగా లభించే ఇళ్ళలో మూడు గదులుంటాయి. ఇవిగాక ఒక హాల్, వంటిల్లు, స్నానాలగది ఉంటాయి. ఇంటి వైశాల్యం 800 చదరపుటడుగులుంటుంది. అవసరమైతే సిద్ధంగా వున్న భాగాలతో పెంచుకోడానికీ వీలుంటుంది. భాగాల ఖరీదు 5,250 డాలర్లు. ఈ భాగాలను స్థలం దగ్గరికి పంపి ఇళ్లు కట్టడం పూర్తి చేసి, గృహప్రవేశం అయేసరికి మరో 2,750 డాలర్ల దాకా ఖర్చవుతుంది.

ఇలాంటి రెడీమేడ్ భాగాలతో ఇళ్లు కట్టుకోవడంలో కొన్ని ప్రత్యేక, లాభాలు లేకపోలేదు. ఎండాకాలం శీతాకాలం, వానాకాలం అన్న బాధ లేకుండా ఎప్పుడు కావలిస్తే అప్పుడు శీఘ్రగతిలో ఇళ్లు కట్టుకోవచ్చు. ఇళ్లు కట్టుకోవడంలో ఇబ్బందులు లేకుండా ఖర్చులు సమానముగా వుంటాయి. కూలివాళ్లు, పనివాళ్లు దొరకకపోవడంవంటి ఇబ్బందులు చాలా వరకు తొలగిపోతాయి. పుణాదులకు, ఇళ్ళ గచ్చుకి, విడి భాగాలు అమర్చి. కుళాయివంటివి ఏర్పాటు చేయడానికి కొద్దిమంది ఉంటే సరిపోతుంది. ముందుముందు అట్టివారి అవసరంకూడా తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. విడి భాగాల ఎగుమతికి కూడా ఆలోచిస్తున్నారు.

జర్మనీలో యింకా అన్ని భాగములు తయారు చేయడం జరగడము లేదు. 1960 లో విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న రెడీమేడ్ ఇళ్ళ సంఖ్య రెండింతలయింది. అందుచేత జర్మనీలో యీ పరిశ్రమయెడ చాలా మంది అభిలాష ప్రదర్శిస్తున్నారు, జర్మనీలో జనాభా తక్కువ కావడం వల్ల చాలామంది తయారయిన ఇళ్ళు కట్టుకుంటున్నారు. క్రమేణా రెడీమేడ్ యిళ్ళు కట్టుకున్న ఇళ్ళంత సౌఖ్యంగా వుండవన్న భావము పోతోంది. రెడీమేడ్ ఇళ్లుకూడా కావల్సినట్టు కట్టుకోవచ్చునని జర్మన్లు గ్రహించారు.

ప్రపంచంలో అతి ఆధునికమైన ఆస్పత్రి

యూరప్ అంతటిలోనూ అతి ఆధునికమైన ఆస్పత్రి కొకదానిని పశ్చిమ బెర్లిన్‌లో ఏర్పాటు చేయడానికి ఇద్దరు అమెరికన్, ఒక జర్మన్ నిర్మాణ వాస్తు నిపుణులు పథకాలు తయారు చేస్తున్నారు. ఈ కొత్త ఆస్పత్రి దానికి చెందిన వివిధ శాఖలు, వాటి భవనాలు నిర్మించడానికి అమెరికాలోనూ, జర్మనీలోనూవున్న భవన నిర్మాణ, వైద్యవిషయక, సాంకేతిక విజ్ఞానం అంతా వినియోగిస్తున్నారు. ఈ భవన నిర్మాణ పథకాలనీ ఆస్పత్రిలో ఏర్పాటు చేయవల్సిన సౌకర్యాలనీ పశ్చిమ బెర్లిన్‌లోని స్వేచ్ఛా విశ్వవిద్యాలయం శాస్త్రీయ పరిషత్తు, వైద్యపరిషత్తు ఆమోదించారు. దీనిలో వైద్యానికీ, వైద్యవిద్యాబోధనకీ అవకాశాలుంటాయి. దీని నిర్మాణానికి నుమారు నాలుగు కోట్ల డాలర్లు ఖర్చు అవుతుందని అంచనా.

ప్రస్తుతానికి 14 వందల మంది రోగులకి చికిత్సా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఆస్పత్రి వైశాల్యం 20 లక్షల 70 వేల చదరపుటడుగులు. దీనిలో 9 లక్షల 80 వేల చదరపుటడుగులు మేర భవనాల నిర్మాణం జరుగుతుంది. అన్నిరకాల వైద్య సౌకర్యాలనీ ఒకేచోట కేంద్రీకరించి సర్వాంగ సౌష్టవంగల ఆస్పత్రిగా నిర్మించి ప్రత్యేక నైపుణ్యంగలిగిన అంతర్జాతీయ పరిశోధనా కేంద్రంగా దీనిని రూపొందించడమే వీరి ఆశయం దానికనే వీరింత పెద్ద ఆస్పత్రి నిర్మిస్తున్నారు.

దీనిలో అతి ఆధునికమైన పరికరాలు, విధానాలు, సరుకు సామగ్రి, యంత్రాలు ఏర్పాటుచేసి ప్రపంచంలో వైద్య పరిశోధకులనీ, శాస్త్రజ్ఞులనీ ఆకర్షించాలని ప్రయత్నిస్తున్నారు.

